



## సెయింట్ థెరిస్సాలో ఘనంగా

# సెమీ క్రిస్మస్ వేడుకలు

**చింతకాని, కెరటం న్యూస్**

బుడిబుడి అడుగుల చిన్నారుల నృత్యాలు, ఆటపాటలు, విద్యార్థుల స్కిట్స్, ఏకపాత్రాభినయాలు, డీజే పాటలతో సెయింట్ థెరిస్సా హైస్కూల్ ప్రాంగణం శు క్రవారం మార్మోగి పోయింది. ఆద్యంతం మనసుకు ఉల్లాసాన్ని కలిగిస్తూ ఆహ్లాదకర రీతిలో సాగిన విద్యార్థుల కలా ప్రదర్శనలు స్కూల్‌లో క్రిస్మస్ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురం క్రాస్ వద్ద ఉన్న సెయింట్ థెరిస్సా స్కూల్‌లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రదర్ స్టీఫెన్, బ్రదర్ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథులుగా చింతకాని మండల విద్యాశాఖ అధికారి శ్యాంసన్, రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, స్థానిక చర్చి ఫాదర్ రెవ. జర్నలిస్టు శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతకాని ఎంఈఓ శ్యాంసన్, రెవరెండ్ ఫాదర్ సంపత్ మాట్లాడుతూ..సమాజంలో శాంతి, ప్రేమకు ఏసుక్రీస్తు చూపిన ప్రేమ మార్గం గొప్పదని అన్నారు. ప్రతీ ఒక్కరూ సహనాన్ని కలిగి ఉండాలని అన్నారు. సహనంతోనే అన్నీ సాధించవచ్చని అన్నారు. క్షణికావేశం మనిషిని దిగజారిపోయేలా చేస్తుందన్నారు. ఓర్పు, సహనం ఉన్నతమైన శిఖరాలకు చేర్చుతుందన్నారు. ఏసు క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించిన 33ఏండ్ల వయసులోనే మానవాళికి ఎన్నో నీతి బోధలు తెలియజేశారని అన్నారు. చివరికి ఆయనను శిలువను వేస్తున్న వారిని కూడా క్షమించమని తండ్రిని వేడుకున్న గొప్ప దేవుడని అన్నారు. అలాంటి దేవుడు నేడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది గుండెల్లో కొలువుదీరి ఉన్నాడని అన్నారు. డిసెంబర్ 25న ఏసుక్రీస్తు






పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ మంతా క్రిస్మస్ వేడులకు ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. నీవలే నీ పొరుగువానిని ప్రేమించమని ఏసుక్రీస్తు చెప్పిన మాట ప్రతీ మానవుని జీవితంలోనూ గొప్ప మాట అని అన్నారు.

### ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు..

సెయింట్ థెరిస్సా హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. తొలుత ముఖ్యఅతిథులు శ్యాంసన్, కన్నెబోయిన కుటుంబరావు, ఫాదర్ సంపత్, బ్రదర్‌లు స్టీఫెన్, సంతోష్, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి సెమీక్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిలీప్, నాగేశ్వరరావు, అనిల్‌కుమార్, రవిబాబు, ఏసుబాబు, లిస్సీ, రజిని, పవన్, సుజాత, సంజన, అంజన, సలోమి, శ్రావణి, రోజా, అనూష, వెంకటరావమ్మ, నాగమణి, స్పందన, అన్నపూర్ణ, శాంతి, షాహిదా, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.







